జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
గురువారం 25 12 2025
సంపుటి 1 సంచిక 34
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

**విలేకరులు కావలెను**
నిత్య నూతన ఒరవడితో వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న జ్వాల దశ పత్రికలో భాగమయ్యేందుకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)



### అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. 2



### ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మెల్బోర్న్‌లోని భారతీయ తెలుగు క్రైస్తవుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. షీబా, జాయ్ జోషి, సుమంత్, పీటర్ రావెల్లా, సునీల్ మీసాల, ఇమ్మానుయేల్ల నేతృత్వంలో ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ నగరంలో నివసిస్తున్న తెలుగు క్రైస్తవులంతా స్థానికంగా ఉన్న హల్సాసింగ్ చర్చ్లో చేరి కేక్ కట్ చేసి క్రిస్టమస్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. 3



### పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు: డీజీపీ

తెలంగాణ రాష్ట్ర పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని అంతర్గత లేఖ ద్వారా హెచ్చరించారు. 4



## మేడారం మహా జాతర కోసం ఏర్పాట్లు ముమ్మరం

**మేడారంలో గద్దెలపై కొలువుదీరిన గిడిద్దరాజు, గోవిందరాజులు.**

**దశ, ములుగు :**

మేడారం మహా జాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

మిగతా 4వ పేజీలో

## ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే..

**వచ్చే ఏడాది నుంచి పిల్లలకు టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజనం**

**రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యత తీసుకుంటానని హామీ..**

**కోటి మందికి ఇందిరమ్మ చీరలు.. నా ఆడబిడ్డలకు సారెగా ఇస్తామని : సీఎం రేవంత్ రెడ్డి**




**దశ, నారాయణపేట (కోస్గి):**

వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకు టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కెసిఆర్ సిఎం అయినా.. కొడంగల్‌కు నీళ్లు రానివ్వలేదు. పాలమూరు, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు.. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. పదేళ్లలో కాంట్రాక్టర్లకు రూ.1.83 లక్షల కోట్ల బిల్లులు మాత్రం చెల్లించారు. కమీషన్ల రూపంలో రూ.వేల కోట్లు కెసిఆర్ కుటుంబం పొందింది. చెప్పులు లేకుండా తిరిగిన

*"ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో సిఎం పర్యటించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సర్పంచ్‌లు ఇంటింటికీ వెళ్లి రేషన్ కార్డు రాని వారి పేర్లు రాసుకోవాలని సూచించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం రాని పేదల పేర్లు రాసుకోవాలని.. రైతు భరోసా అందని రైతుల వివరాలు సేకరించాలని అన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కోటి మందికి ఇందిరమ్మ చీరలు.. నా ఆడబిడ్డలకు సారెగా ఇస్తామని పేర్కొన్నారు.*

4లో

## సర్వాంగ సుందరంగా ముస్తాబయిన చర్చులు

**దశ, సికింద్రాబాద్:**




క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని చర్చిలన్నీటిని నిర్వాహకులు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. గంటల వ్యవధిలో వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో క్రైస్తవ సోదరులు షాపింగ్ లతో బిజీ బిజీగా మారిపోయారు. ముఖ్యంగా ఈ రోజు కోసం వారు ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తారని చెప్పడంలో ఎటువంటో అతిశకయోక్తి లేదు. క్రిస్మస్ పండుగకు ఒక రోజు ముందుగా అనగా నేటి రాత్రి 11గంటలకే తమ తమ చర్చిలు వద్దకు చేరుకొని ప్రార్థనలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగి తెలుతారు. ఒకరికొకరు కరచాలనం, ఆలింగనాలూ చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొని అర్ధరాత్రి 12 గంటల తరువాత తమతమ నివాసాల వద్దకు వెళ్లి ఇళ్లముందు రంగురంగుల హరివిల్లులతో అందంగా తీర్చిదిద్దుతారు. ముఖ్యంగా క్రైస్తవులంతా దాదాపు 10 రోజుల ముందునుండే ఇళ్ల వద్ద స్టార్ (విద్యుత్ దీపాల నక్షత్రాన్ని) ఏర్పాటు చేసుకొని ప్రతి రోజు రాత్రుళ్లు తమతమ చర్చిల సభ్యుల ఇళ్ళవద్దకు వెళ్లి ప్రార్థనలు చేస్తారు. డిసెంబర్ 31వరకు కొనసాగిస్తారు. సర్వమానవ సౌభ్రాతృత్వం, శాంతిని కాంక్షిస్తూ దేవదేవుడ్ని ప్రార్థిస్తామని క్రైస్తవ ప్రతినిధులు, పాస్టర్లు తెలిపారు.



## యాదాద్రి లో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

**దశ యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవోపేతముగా నిర్వహింపబడు వైకుంఠ ఏకాదశి మహోత్సవములు, అధ్యయనోత్సవములలో భాగంగా ఈ డిసెంబర్ 30వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశికి

## ఏడాదిలో కండోమ్స్ కోసం లక్ష రూపాయిలు..

- వాడు మగాడురా బుజ్జీ.
- ప్రజలు ఎక్కువగా ఆర్డర్ చేసిన వాటిల్లో కరివేపాకు మొదటి స్థానంలో.
- ఇన్ స్టా మార్ట్ ఈ ఏడాదికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు.




**దశ, ముంబై:**

మరికొద్ది రోజుల్లో 2025 కాలగర్భంలో కలిసిపోనుంది.. ఈ నేపథ్యంలో ఈ ఏడాదికి సంబంధించిన అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఈ కామర్స్ అనేది ప్రస్తుతం మన జీవితంతో అవినాభావ సంబంధాన్ని ఏర్పరచుకున్న నేపథ్యంలో.. ఈ కామర్స్ సంస్థలు తమ లావాదేవీలను వెల్లడిస్తుంటాయి. తమకు ఎదురైన అనుభవాలను పంచుకుంటాయి. మనదేశంలో ఈ కామర్స్ సంస్థలలో దిగ్గజ కంపెనీ ఇన్ స్టా మార్ట్ ఈ ఏడాదికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.ఆ సంస్థ వెల్లడించిన ఈ ఏడాది వార్షిక నివేదిక ప్రకారం.. అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బెంగళూరు నగరానికి చెందిన ఓ వ్యక్తి

మిగతా 4వ పేజీలో



## న్యూ ఇయర్ జోష్‌లో తప్పులు చేస్తే...

- సెలబ్రేషన్స్‌ని ఇల్లీగల్‌గా చేసుకొని... కేసుల బారిన పడొద్దు.
- హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు : సిపి సజ్జనార్

4లో

## 1,441 పాఠశాలలను మూసివేసిన విద్యా శాఖ

**దశ, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు లేని 'జీరో' ప్రభుత్వ పాఠశాలలపై పాఠశాల విద్యా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు లేని పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి వాటిని ఏకీకృత జిల్లా పాఠశాల విద్యా సమాచారం గణాంకాల్లో చూపించరు. ఒక్క విద్యార్థి కూడా లేని ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య తెలంగాణలో అధికంగా ఉంది. 2024-25 విద్యా సంవత్సరపు లెక్కల ప్రకారం తెలంగాణలో ఇలాంటి పాఠశాలలు 2,245 ఉన్నాయి.

మిగతా 4లో

**తల్లిదండ్రులు కోరితే తెరవడానికి సిద్ధమన్న విద్యాశాఖ.**




ఏసీబీ వలకు చిక్కిన

## రవాణా శాఖ తిమింగలం



- డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆస్తుల విలువ రూ.250 కోట్లు.

4లో

## ఎయిర్ ప్యూరిఫయర్‌పై జీఎస్టీ తగ్గించండి..

**ప్రభుత్వాన్ని కోరిన ఢిల్లీ హైకోర్టు.**

**దశ, న్యూఢిల్లీ:** ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం ఉన్న విషయం తెలిసిందే. అయితే ఎయిర్ ప్యూరిఫయర్‌లపై జీఎస్టీ తగ్గించకపోవడం పట్ల ఢిల్లీ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. వాయు నాణ్యతను దృష్టిలో పెట్టుకుని, దానిని ఎమర్జెన్సీగా భావించి ఎయిర్ ప్యూరిఫయర్లపై పన్నులు తగ్గించాలని కోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జ్టిస్ తుషార్ రావు గేదెలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు చేపట్టింది. ఎయిర్ ప్యూరిఫయర్లను మెడికల్ డివైస్‌లుగాభావించి, వాటిపై ఉన్న




18 శాతం జీఎస్టీని 5 శాతానికి చేర్చాలని కోర్టులో పిల్ వేశారు.అయితే ఈ అంశంలో ఏమీ

మిగతా 4 లో

దశ
నిజం.. నిర్భయంగా..





## సహచర కానిస్టేబుల్ కుటుంబానికి అండ

*రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కమలాకర్ కుటుంబ సభ్యులకు రూ. 2,67,000 అందజేత*

**దశ, సూర్యాపేట ప్రతినిధి:** తమతోపాటు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి రోడ్డు ప్రమాదంలో చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. వివరాల ప్రకారం నాగారం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ శీలం కమలాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా 2009 బ్యాచ్ కు చెందిన మిత్రులు తోటి మిత్రుల నుండి రూ. 2,67,000/- మొత్తాన్ని కలెక్ట్ చేసి కమలాకర్ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో 2009 బ్యాచ్ కానిస్టేబుల్లు జె శ్రీకాంత్, టీ నరేష్, కె సైదులు, సీహెచ్ దుర్గాప్రసాద్, జోసెఫ్, మధుకర్, రవి, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

## జిపి వాటర్ మెన్ కు ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ కొండ



**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామపంచాయతీలో వాటర్ మెన్ పనిచేస్తున్న నరసయ్య ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ నరసయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.నర్సయ్యకు అవసరమగు మందులు పంపిస్తానని సర్పంచ్ కొండ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి: దున్న శ్రీనివాస్



**దశ, నడిగూడెం:** ప్రభుత్వ అందిస్తున్న ఉచిత నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గొర్రె లకు,మేకలకు నట్టల మందు కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జీ వాలకు నట్టల మందు తాగించటం వలన అంతర పరాన్న జీవులు నశించి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా ఉంటాయని, శారీరక దృఢత్వం కలిగి జీర్ణకోశ వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ అఖిల,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపినాథ్, కరివిరాల మాజీ సర్పంచి పాతకోట్ల నాగేశ్వరరావు,నాయకులు శ్రీకాంత్, అనిల్, పశు వైద్య సిబ్బంది నరసింహారావు, నాగేశ్వరరావు,బిఏలు మహేష్,గోవర్ధన్ రమణ, గొర్రెల,మేకల కాపలదా రులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** పాల్వంచ పట్టణ పరిధిలోని బుల్లోరిగూడెం ఉన్న స్వాతి స్కూల్ లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ముఖ్య అతిథులుగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ నీలిమా చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పండగను కుటుంబ సభ్యులు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. అంతేకాకుండా పండుగల విశిష్టత గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని, విజయలక్ష్మి, తిరుపతమ్మ, స్వాతి, సుప్రియ, పూజిత, శ్రావణి, శ్యామల, శ్రీను, స్వప్న, కావ్య, సమత తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు పొందడం నా అదృష్టం: అవార్డు గ్రహిత కౌటికే విఠల్




**దశ, ఓయూ:** హైబిజ్ టివి నిర్వహించిన బిజినెస్ ఎక్సలెన్స్2025 అవార్డ్ మూడవ ఎడిషన్ లో కౌటికే విట్టల్ కు ఎంట్ర పెన్యూర్ ఆఫ్ ది అవార్డు కౌటికే విట్టల్ కు జీవిత బీమా రంగంలో అసాధారణమైన సేవలందించినందుకుగాను అవార్డు ఆయనకు దక్కింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ అవార్డును మిస్ యూనివర్స్ తెలంగాణ కేశ్వి చావుడా మరియు ఏవీపీ చక్రవర్తి చేతుల మీదుగా కౌటికెవిటల్ కు అందజేయడం జరిగింది. అవార్డు గ్రహీత కౌటికెవిటల్ మాట్లాడుతూ నేను నాలుగు దశాబ్దాలుగా భారతీయ జీవిత బీమా సంస్థలు చేసిన సేవలకు ఈ విశేషమైన గుర్తింపు లభించిందని ఆయన తెలిపారు. నేను కస్టమర్లతో పాలసీలు చేయించడమే కాకుండా వారి కష్టసుఖాలలో కూడా పాలుపంచుకుంటానని ఆయన తెలిపారు. నాకు ఈ అవార్డు దక్కడం నా వ్యక్తిగత విజయం కాదు, నా పాలసీదారులు మరియు నా ఏజెంట్ల కృషి ఫలితమే ఈ అవార్డు దక్కింది అని కౌటికె విటల్ తెలిపారు.నేను పాలసీదారుల కుటుంబ భద్రతకు నేను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

❖ *జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్*



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు దర్యాప్తు పురోగతి బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 34 అండర్ ఇన్వెస్టిగేషన్ అట్రాసిటీ కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు.

ప్రతి కేసును పారదర్శకంగా నిబంధనల ప్రకారం విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అత్యాచారానికి గురైన మహిళలకు భరోసా కల్పించేందుకు భరోసా కేంద్రం ద్వారా అవసరమైన సహాయం మానసిక ధైర్యం అందేలా చూడాలని సూచించారు. అలాగే పాఠశాల స్థాయిలోనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు యుడైస్ సమాచారం ఆధారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు స్థితిగతులపై సమగ్ర నివేదికలు అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని వాటిపై క్షేత్రస్థాయిలో కమిటీల ద్వారా యువతకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జనవరి 18, 19 తేదీల్లో కమిటీ సభ్యులను హైదరాబాద్ శిక్షణ కేంద్రాలు, పాల్వంచలోని చరిత ఆర్గానిక్ ఫారం, పట్టుపురుగుల పరిశ్రమ, లోతువాగులోని సమీకృత వ్యవసాయం, మొరంపల్లి బంజర మోడల్ ఫామ్ హౌస్, మిట్టగూడెం చేపల పెంపకం యూనిట్‌లకు అధ్యయన సందర్శనకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టపరమైన అన్ని నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. బాధితుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, కేసుల విచారణలో ఎలాంటి అలసత్వం వహించబోమన్నారు. బాధితులు న్యాయం పొందే వరకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైతే ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సూపర్డెంట్ హనుమంతరావు, సీనియర్ సహాయకులు ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అండ్ మహా ఎడిటింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీబాయి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులను కాపాడాలి

❖ *అదనపు కలెక్టర్ వేణుగోపాల్*




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** వినియోగదారుల హక్కులను కాపాడాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్ ను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్జ్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైడ్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తతే ఆయుధం

❖ *మహబూబాబాద్ డీఎస్పీ ఎన్.తిరుపతిరావు*



**దశ, మహబూబాబాద్:** సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ డీఎస్పీ శ్రీ ఎన్. తిరుపతిరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని తెలిపారు.

ఆన్‌లైన్ పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. లోన్ యాప్స్, బెట్టింగ్ యాప్స్ వాడటం వల్ల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరస్తుల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పోలీస్, సీబీఐ అధికారులమని చెప్పుకుంటూ వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని, అలాంటి కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని తెలిపారు.

ప్రస్తుతం పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న సైబర్ నేర కేసులను ఉదాహరణగా వివరించారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్, సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ పాల్గొన్నారు.

## సాయి యాదవ్ నివాసంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప పడి పూజ



**దశ ఓయూ :** సాయి యాదవ్ తార్నాక లోనీ అపార్ట్మెంట్ లోని నివాసంలో అయ్యప్ప స్వామికి అభిషేకం, అయ్యప్ప పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో వారి బృందం అయ్యప్ప స్వాములు భజన పాటలు పడుతూ అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. పడి పూజకు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అయ్యప్ప భజనలు చేస్తూ తన్మయత్వం పొందారు. అన్నదాన ప్రభువు కుటుంబ సభ్యులు యాదగిరి యాదవ్, స్వరూప, కిషోర్ యాదవ్, ప్రణయ, రోజా, సాయి యోక్షిత్ యాదవ్, లక్షిక, కృషిక, చన్విక, గురు స్వాములు సదా, ఎల్.ఎల్.బి శ్రీనివాస్, బాబా అశోక్, రైల్వే శ్రీనివాస్, చరణ్ గౌడ్, స్వరాజ్, సత్తి, నాగరాజు, హరి, చంద్రకాంత్ యాదవ్ తో పాటు పలువురు అయ్యప్పలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర చిన్నారుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

❖ *హైదరాబాద్, మంచిర్యాల ప్రాంతాల్లో లక్షల రూపాయలకు విక్రయం*

**దశ, హైదరాబాద్ :** సైబరాబాద్ పోలీసులు అంతర్రాష్ట్ర చిన్నారుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు చేశారు. గుజరాత్ నుంచి పసిపిల్లలను అక్రమంగా తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాల ప్రాంతాల్లో లక్షల రూపాయలకు విక్రయిస్తున్న ముఠా సభ్యులను గుర్తించి అరెస్టు చేశారు. సైబరాబాద్ స్పెషల్ పోలీస్ టీమ్స్.. గుజరాత్‌కు చెందిన ఏజెంట్లతో సంప్రదింపులు జరుపుతూ ఈ అక్రమ రవాణా వ్యవహారాన్ని గుర్తించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్



ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పసిపిల్లలను రక్షించి సురక్షిత కేంద్రాలకు తరలించారు.

ఈ వ్యవహారంలో కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ముఠాకు మరిన్ని లింకులు ఉన్నాయనే అనుమానంతో గుజరాత్ పోలీసులతో సమన్వయం చేస్తూ విచారణ చేపట్టారు. చిన్నారుల అక్రమ రవాణాకు సంబంధించి ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 100 లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

దశ
నిజం.. నిర్భయంగా..

03
గురువారం
25-12-2025
WWW.
DASHANEWS
.COM



## కాంగ్రెస్ పార్టీలోకి కోనాపూర్ ఉప సర్పంచ్ పంచమి రాజు

**దశ, దౌల్తాబాద్:** సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన పంచమి రాజు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంచమి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ వ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ...

❖ *ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం*



**దశ, హైదరాబాద్:** భారతదేశం మరియు విదేశాలలో పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొంటున్న సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్ కోర్సులలో ఆన్‌లైన్ శిక్షణ కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ (NACS) తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, పాలిటెక్నిక్ డిప్లొమా మరియు ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లలో ఉత్తీర్ణులైన లేదా చదువుతున్న అభ్యర్థులకు ఈ కోర్సులు తెరిచి ఉన్నాయి. సాఫ్ట్‌వేర్, ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, డిఫెన్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్, రిటైల్, ఈకామర్స్ మరియు విద్య వంటి రంగాల నుండి పనిచేసే నిపుణులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

NACS సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హ్యాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హ్యాకింగ్ మరియు మాస్టర్ ప్రోగ్రామ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హ్యాకింగ్ వంటి కోర్సులను అందిస్తోంది. శిక్షణ వ్యవధి ఐదు నుండి పది నెలల వరకు ఉంటుంది. అకాడమీ ప్రకారం, కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న సంస్థ కింద సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయి. శిక్షణ పొందిన అభ్యర్థులకు భారతదేశం మరియు విదేశాలలో సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్ మరియు ట్రైనర్ వంటి వివిధ రంగాలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం www.nacsindia.org వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా 7893141797 నంబర్‌ను సంప్రదించవచ్చు. నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ విమల రెడ్డి మాట్లాడుతూ.. యువత మరియు పని చేసే నిపుణులను పరిశ్రమకు సంబంధించిన సైబర్ భద్రతా నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే ఈ చొరవ లక్ష్యం అని అన్నారు.



## క్రిస్మస్ సంబరాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి

**దశ, దౌల్తాబాద్:** క్రిస్మస్ పండగను పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనులశాఖ మంత్రి వివేక్ గడ్డం వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమం కోసం ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రపంచమంతటికి శాంతి, క్షమాగుణాలను బోధించిన ఏసుక్రీస్తును స్మరించుకుంటూ క్రిస్మస్ పండగను జరుపుకోవడం తనకు చిన్ననాటి నుంచే అలవాటని అన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం క్రైస్తవ సోదరుల మధ్య క్రిస్మస్ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా, సఖ్యతతో పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథులు క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రైస్తవ సంఘాల నాయకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో జీవాలకు నట్టల మందుల పంపిణీ



**దశ, ఎల్లారెడ్డిపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో జీవాలకు నట్టల మందులను సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో జీవాలకు నట్టల మందులను అందజేస్తే ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. పశు సంపదని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట వార్డు సభ్యులు గాంతుల సతీష్ యాదవ్, కొండ పర్శ గౌడ్, వెటర్నరీ డాక్టర్ రేణుక తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనతోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి

❖ *మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం*



**దశ, దౌల్తాబాద్ :** దుబ్బాక నియోజకవర్గంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరోసారి చాటింది. జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరై, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే శక్తి కాంగ్రెస్‌కే ఉందని స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు వెనుకబడ్డాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల ముఖచిత్రమే మారుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం ప్రజల సమస్యలకు పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వాన్ని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని, ప్రజలే కాంగ్రెస్‌కు బలం అని ధీమా వ్యక్తం చేశారు.

## పాత అంగడి బజార్ యువకుల ఔదార్యం

❖ *అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి 10 వేల ఆర్థిక సహాయం*



**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన బాల మహేందర్ దుబాయ్ వెళ్లి అనారోగ్యంతో ఇంటికి చేరుకోగా ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడక మంచానికే పరిమితమయ్యాడు.. మహేందర్ కు ప్రతిరోజు ఆక్సిజన్ మీటర్ తో ఆక్సిజన్ అందిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేందర్ తన భార్య పిల్లల కోసం పొట్ట చేత పట్టుకొని దేశం కానీ దేశం వెళ్లి అనారోగ్యంతో తిరిగి వచ్చి మంచానికే పరిమితం కాదా వాళ్ళ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారిపోయింది.. ఇట్టి విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత అంగడి బజారుకు చెందిన కొంతమంది యువకులు బుధవారం మహేందర్ ఇంటికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం వారికి పదివేల రూపాయలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.. తన భర్త వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం చేసిన పాత అంగడి బజార్ యువకులకు మహేందర్ భార్య బాల సంధ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాత అంగడి బజార్ యువకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మహేందర్ కు ఇంకెవరైనా దాతలు మానవత్వంతో స్పందించి ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయగలరని కోరారు..





## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**దశ, ఓయూ:** మెల్బోర్న్‌లోని భారతీయ తెలుగు క్రైస్తవుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. షీబా, జాయ్ జోషి, సుమంత్, పీటర్ రావెల్లా, సునీల్ మీసాల, ఇమ్మానుయేల్ల నేతృత్వంలో ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ నగరంలో నివసిస్తున్న తెలుగు క్రైస్తవులంతా స్థానికంగా ఉన్న హల్సాసింగ్ చర్చ్లో చేరి కేక్కట్ చేసి క్రిస్టమస్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు జనన ఘట్టాన్ని ప్రతిబింబించే నాటికల ప్రదర్శన, ప్రత్యేక క్రిస్మస్ గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. యేసు క్రీస్తు ప్రేమ, రక్షణ సందేశాన్ని ప్రకటించారు. ప్రవాస భారతీయుల మధ్య ఉన్న విశ్వాస బంధాలను చాటి చెప్పారు. ఆధ్యాత్మిక ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుతున్నామనీ నిర్వాహకులు పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రజలందరికి, సీఎం రేవంత్రెడ్డి, మంత్రి అజారుద్దీన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ తదితరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మెల్బోర్న్‌లోని నలుమూలల నుంచి తెలుగు క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నాయి.

## క్లెయిమ్ ఆస్తుల చెల్లింపులను సద్వినియోగం చేసుకోవాలి




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** బ్యాంకుల్లో నిల్వ ఉన్న వంశస్తుల క్లెయిమ్ ఆస్తుల చెల్లింపులను సద్వినియోగం చేసుకోవాలని డి ఎం లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మీ డబ్బు మీ హక్కు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎవరైనా తమ కుటుంబ సభ్యులు గతంలో క్లెయిమ్ చేయించుకొని నగదును తీసుకోలేని వారు వారి వారసులు బ్యాంకులకు వచ్చి వారసులం అనే ధ్రువీకరణ పత్రాలతో క్లైమ్ అయిన నగదును తీసుకోవచ్చని తెలిపారు. ఈ నగదును తీసుకోవడానికి ఎలాంటి కాలపరిమితి లేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకులో ఉన్న క్లైమ్ క్లియరెన్స్ కు అవకాశం కల్పిస్తుంది అన్నారు జిల్లాలో 32 కోట్లకు పైగా ఆస్తులు చెల్లింపులు ఉన్నాయని వివరించారు ఇప్పటివరకు 1.2 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించడం జరిగిందని అన్నారు అన్ని బ్యాంకుల సహకారంతో ఈ అవకాశాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ప్రతినిధి గోమతి, టి జి బి బ్యాంక్ మేనేజర్ ఆనంద్, వివిధ బ్యాంక్ అధికారులు నరేష్, శ్రవణ్ కుమార్, అలీముద్దీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి భవనం పూర్తి చేయాలని డీఈ ఆదేశాలు



**దశ, ఆమనగల్లు :** ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని టీజీఎంఎస్ఐడీసీ డీఈ కోటయ్య ఆదేశించారు. బుధవారం ఆయన ఆసుపత్రి భవనాన్ని సందర్శించారు. ఫిబ్రవరి నెల చివరి నాటికి భవనం పూర్తి కావాలని, కాంట్రాక్టర్ కు గడువు ఉందని అంతలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిఇ సూచించారు.

## క్రిస్మస్ కోసం ముస్తాబైన చర్చిలు



**దశ, దౌల్తాబాద్:** లోక రక్షకుడు యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండగ కోసం సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా గల చర్చిలను రంగు రంగుల వెలుగులతో అలంకరించారు. బుధవారం రాత్రి నుండి ప్రత్యేక ప్రార్థనలు మొదలు పెట్టి అర్ధరాత్రి బాలయేసు జన్మదిన వేడుకలు నిర్వహిస్తారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. మండలం లో పేరెన్నిక గల శౌరీపూర్ చర్చి అందంగా అలంకరించారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేకంగా ఫాదర్ లచే ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు.


## కుష్టు వ్యాధి సర్వేకి ప్రజలందరూ సహకరించాలి

❖ *త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న*



**దశ నడిగూడెం:** డిసెంబర్ 18 నుండి 31 వరకు జరిగే లెప్రసీ కేసుల గుర్తింపు సర్వే నిర్వహించి మండల కేంద్రంలో కుష్టు వ్యాధి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చని వయసు లింగ బేధం లేదని, మైకో బ్యాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుందని, ఈ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించిన తర్వాత లక్షణాలు బయటపడడానికి మూడు నుండి ఐదు సంవత్సరాలు పడుతుందని అన్నారు. ఈ వ్యాధి సంభవించిన వారి చర్మం మరియు నరాలను ప్రభావితం చేస్తుందని, తొలి దశలో గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే ఎలాంటి అనర్థాలు జరగవని లేకపోతే అంగవైకల్యం సంబవించే ప్రమాదం ఉందని అన్నారు. స్పర్శలేని రాగి రంగు కలిగిన చెమట పట్టని మచ్చలను కుష్టు వ్యాధిగా అనుమానించవచ్చు అన్నారు. కావున కుష్టు వ్యాధి మీద ఉన్న అపోహలన్నీ తొలగించుకొని ఇంటింటికి జరిగే సర్వేలో ప్రజలందరూ సహకరించి ఎలాంటి మచ్చలున్న చూపించి ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత, రాధ, ఆశాలు సైదమ్మ, సునిత, శ్రీలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

# బాయ్ ఫ్రెండ్ తో కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్



**దశ, హైదరాబాద్:** నగరంలోని చిక్కడపల్లిలో డ్రగ్ నెట్‌వర్క్‌ను గుర్తించిన పోలీసులు నిందితుల్ని అరెస్ట్ చేశారు. లేడీ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ తన బాయ్ ఫ్రెండ్ తో కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మంచి ప్యాకేజీతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా ఉన్నా డ్రగ్స్ విక్రయిస్తుందని తెలిసి అంతా షాక్ అవుతున్నారు. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ ఐటీ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సుష్మిత, తన బాయ్‌ఫ్రెండ్ ఇమాన్యుయేల్‌తో కలిసి ఈ డ్రగ్స్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరిద్దరూ కలిసి యువతను లక్ష్యంగా చేసుకుని నిషేధిత మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు చిక్కడపల్లి పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. తమ తనిఖీల్లో భాగంగా సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సుష్మిత, ఆమె బాయ్ ఫ్రెండ్ ఇమాన్యుయేల్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో సింథటిక్ డ్రగ్స్‌గా పిలిచే MDMA, LSD బోల్ట్స్, ఖరీదైన OG కుష్ (గంజాయి రకం) ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న ఈ మాదకద్రవ్యాల విలువ 4 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇమాన్యుయేల్ కొండాపూర్ లో ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. అయితే జల్సాలకు అలవాటు పడిన ప్రేమ జంట సుస్మిత, ఇమాన్యుయేల్ కొంతకాలం నుంచి డ్రగ్స్ విక్రయిస్తోంది. డ్రగ్ పెడ్లర్ సాయికుమార్‌తో కలిసి ఈ జంట నగరంలో మత్తు పదార్థాలను విక్రయిస్తోంది. కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.



## ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే..

**మొదటి పేజీ తరువాయి**
వాళ్లకు బిఆర్ఎస్ పాలనలో బెంజ్ కార్లు వచ్చాయి. మొత్తం రూ.8 లక్షల కోట్ల అప్పు మిగిల్చి పోయారు. ఒకరికి ఎర్రవల్లిలో వెయ్యి ఎకరాల ఫాంహౌస్ వచ్చింది. మరొకరికి జన్వాడలో వందెకరాల ఫాంహౌస్ వచ్చింది. కెసిఆర్ అల్లుడికి మొయినాబాద్‌లో ఫాంహౌస్ వచ్చింది. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం మాత్రం బాగుపడింది. కెసిఆర్ కుటుంబానికి రూ.వేల కోట్ల వ్యాపారాలు వచ్చాయి" అని బిఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో రేవంత్ విమర్శలు చేశారు. తాను ఉన్నంతకాలం కెసిఆర్‌కు అధికారం దక్కనివ్వనని సిఎం రేవంత్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, ఉపఎన్నికలు.. అన్నింట్లోనూ ఓడించామని. ఇంకా వాళ్లదే పై చేయి అంటారా? అని ప్రశ్నించారు. 2029లో అధికారం ముమ్మాటికీ కాంగ్రెస్‌దే అని ధీమా వ్యక్తం చేశారు. కొడంగల్ బిడ్డగా ఇదే తన శపథం అని పేర్కొన్నారు.



## మేడారం మహా జాతర కోసం
# ఏర్పాట్లు ముమ్మరం

**మొదటి పేజీ తరువాయి**
సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాల నుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా.ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది.పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్కసారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గద్దెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.



## న్యూ ఇయర్ జోష్‌లో
# తప్పులు చేస్తే...

**సెలబ్రేషన్స్‌ని ఇల్లీగల్‌గా చేసుకొని... కేసుల బారిన పడొద్దు.**
**గలీజు పనుల జోలికి వెళ్లొద్దు..**
**హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు: సిపి సజ్జనార్**

**దశ, హైదరాబాద్:**
కొత్త సంవత్సరానికి ఓ మంచి వాతావరణంలో స్వాగతం పలకండి, గలీజు పనుల జోలికి వెళ్లొద్దు, సెలబ్రేషన్స్‌ని ఇల్లీగల్‌గా చేసుకొని కేసుల బారిన పడొద్దు అని కూల్‌కూల్‌గా మెసేజ్ ఇస్తున్నారు ఖాకీలు. కాదూకూడదూ అని రెచ్చిపోతే, కథ కటకటాల్లోకే అని గట్టి వార్నింగూ వినిపిస్తోంది.మరో వారం రోజుల్లో న్యూఇయర్ జోష్ షురూ. అంబరాన్నంటే సంబరాలే కాదు, ఓవరాక్షన్లు, ఆవారా పనులూ కూడా అప్పుడే. వెర్రెక్కిన కుర్రకారుకు అడ్డూ అదుపూ ఉండదు. పోలీసులకు ఏడాదంతా ఒక ఎత్తయితే, కొత్త సంవత్సర సీజన్ ఒక్కటీ ఒక ఎత్తు. ఎందుకంటే, సెలబ్రేషన్స్ పేరుమీద అక్కడ జరిగే అరాచకాలకు అంతే ఉండదు. అందుకే, ఎక్సైజ్, డ్రగ్ కంట్రోల్, లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్.. అన్ని శాఖలూ ఒక్కటయ్యాయి. ఈగల్ టీములు కూడా ఎటెన్షన్‌లోకొచ్చేశాయి. GHMCతోపాటు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్‌కి సిద్ధమైంది ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్.హైదరాబాద్‌లోని పబ్బులు, ఫామ్ హౌస్‌లపై డేగ కన్నేశారు ఖాకీలు. డ్రగ్స్ అమ్మేవాళ్లతోపాటు వినియోగించేవాళ్లు కూడా దొరికితే లోపలేయడం పక్కా. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీల్లో కనిపించకూడదు. ఇంతేకాదు, పరిమితికి మించి లిక్కర్ వాడినా నేరమే. అటు, నాన్ పెయిడ్ డ్యూటీ లిక్కర్ మీద కూడా ఫోకస్ పెట్టింది ఖాకీ శాఖ. గంజాయి విక్రయాల్లో స్టూడెంట్స్ కూడా ఉండడంతో కాలేజ్ యాజమాన్యాలు, హాస్టళ్ల ఓనర్స్‌తో మీటింగ్స్ పెట్టి క్లాసులు పీకారు పోలీసులు. ఇటు, ఏపీ, ఒడిషా, మహారాష్ట్ర నుంచి గంజాయి తరలిస్తున్నారన్న వార్తలతో అప్రమత్తమయ్యారు పోలీసులు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు పెట్టి వాహనాలను ఎక్కడిక్కడే తనిఖీ చేసి పంపిస్తున్నారు. ఈగల్ టీమ్స్, ఎస్ఓటీ పోలీసులు కంబైన్డ్ ఆపరేషన్స్ స్పీడప్ చేశారు. నిన్నటికి నిన్న హైదరాబాద్ రాయదుర్గంలో ఐదుగురిని అరెస్ట్ చేసి, 12 గ్రాముల MDMA, 7 గ్రాముల గంజాయి సీజ్ చేశారు. పబ్‌లపై కూడా నిఘా పెంచేశారు. రూల్స్ ఉల్లంఘించిన పబ్‌లపై కేసులు నమోదయ్యాయి .పోలీసులు.

**హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు: పోలీస్ కమిషనర్ సిపి సజ్జనార్ హెచ్చరిక.**
నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సిపి సజ్జనార్ తెలిపారు. నేటి నుంచి హైదరాబాద్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డిసెంబరు 31 రాత్రి హైదరాబాద్ లోని 100 ప్రాంతాల్లోని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుగుతాయని, తనిఖీల్లో పట్టుబడితే వాహనాలు సీజ్, రూ.10 వేలు జరిమానా ఉంటుందని సజ్జనార్ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే 6 నెలల జైలు శిక్ష విధించబడుతుందని, తనిఖీల కోసం 7 ప్లాటూన్ల అదనపు బలగాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. పబ్ లు, త్రీస్టార్, ఆపై హోటళ్లలో అర్ధరాత్రి ఒంటిగంట వరకే అనుమతని.. మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యజమానులదే బాధ్యతని సూచించారు. రద్దీ ప్రాంతాలు, పార్టీ వెన్యూలు, జంక్షన్లలో మఫ్టీలో 15 షీ టీమ్స్ ఏర్పాటు చేశామని సిపి సజ్జనార్ పేర్కొన్నారు.




## 1,441 పాఠశాలలను మూసివేసిన విద్యా శాఖ

**మొదటి పేజీ తరువాయి**
పాఠశాల విద్యా శాఖ పరిధిలో 2 వేలకు పైగా పాఠశాలలు ఉండగా, వాటిలో 1,441 చోట్ల విద్యార్థులు లేరు. ఉపాధ్యాయ పోస్టులు కూడా లేవు. మరో 600 పాఠశాలల్లో విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయి. ప్రస్తుతానికి 1,441 పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయనున్నారు. మిగిలిన పాఠశాలలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పాఠశాలలు పని చేయడం లేనందున తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. గ్రామస్థులు తమ పిల్లలను బడికి పంపిస్తామని కోరితే పాఠశాలలను తిరిగి తెరుస్తామని, ఉపాధ్యాయులను కూడా నియమిస్తామని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మారుమూల శివారు తండాల్లో కూడా తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ ఏడాది 200 పాఠశాలలను కొత్తగా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తు చేస్తున్నారు.



## యాదాద్రిలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు సీఎం కు ఆహ్వానం

**దశ యాదగిరిగుట్ట:**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవోపేతముగా నిర్వహింపబడు వైకుంఠ ఏకాదశి మహోత్సవములు, అధ్యయనోత్సవములలో భాగంగా ఈ డిసెంబర్ 30వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశికి విచ్చేసి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని దేవస్థాన ఈఓ ఎస్ వెంకటరావు ఆహ్వాన పత్రికను అందజేశారు. దేవస్థాన ప్రధానార్చకులు,అర్చకులు వేద పండితులు శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు ముఖ్యమంత్రికి అందజేసి ఆశీర్వదించారు. వైకుంఠ ఏకాదశి రోజు యాదగిరిగుట్ట స్వామివారి దేవస్థానంలో భక్తుల కోసం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఈఓ వెంకట్రావు తెలిపారు.

## ఏసీబీ వలకు చిక్కిన రవాణా శాఖ తిమింగలం

**దశ, హైద్రాబాద్:**
మహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ, హైదరాబాద్ నగరంలోని బోయినపల్లిలో నివాసం ఉంటున్న ఎం.కిషన్ నాయక్ , తన బంధుమిత్రుల ఇళ్లతో కలిపి 12 చోట్ల ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయన ఇంటితో పాటు, నిజామాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో ఉన్న తన బంధుమిత్రుల ఇళ్లతో కలిపి 12 చోట్ల తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు దాసులు చేపట్టారు. అతనికి నారాయణఖేడ్ ప్రాంతంలో 31 ఎకరాలు, నిజామాబాద్ ప్రాంతంలో 10 ఎకరాలు, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న లహరి ఇంటర్నేషనల్ హోటల్లో 50% వాటా, రాయల్ ఓక్ ఫర్నిచర్ షాపుకు లీజుకు ఇచ్చిన 3000 గజాల



వాణిజ్య స్థలం, కిలో బంగారు ఆభరణాలు, బ్యాంకు ఖాతాలో రూ.1.37 కోట్ల నగదు, అశోక్ టౌన్ షిప్‌లో రెండు ఫ్లాట్లు, 4000 గజాల స్థలంలో పాలి హౌస్ ఉన్నట్లు గుర్తించామని తెలిపిన ఏసీబీ డీజీ చారుసిన్హా తెలిపారు. కిషన్ నాయక్ బంధువుల ఇంట్లో దొరికిన ఆస్తి పత్రాలన్నీ స్వాధీనం చేసుకుని, ఆయన ఆస్తులు రూ.250 కోట్లు ఉంటాయని ఏసీబీ అధికారులు వెల్లడించారు.




## ఎయిర్ ప్యూరిఫయర్‌పై జీఎస్టీ తగ్గించండి..

**మొదటి పేజీ తరువాయి**
చేయలేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి కావాలని, కానీ అధికారులు నాణ్యమైన గాలిని అందివ్వలేకపోతున్నట్లు ధర్మాసనం పేర్కొన్నది. ప్రతి రోజు మనిషి సగటున 21వేల సార్లు శ్వాస పీల్చుకుంటారని అంటే అన్ని సార్లు వాయువు పీలిస్తే దాని వల్ల ఎంత హాని జరుగుతుందో అంచనా వేసుకోవానల్నారు. కపిల్ మదన్ అనే వ్యక్తి ఈ పిటీషన్ వేశారు. తీవ్ర సంక్షోభం వేళ ఎయిర్ ప్యూరిఫయర్లను లగ్జరీ ఐటమ్‌లుగా భావించవద్దు అన్నారు.



## యాదాద్రి పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శ్రీమాన్ బూస్ కృష్ణ ఒక కిలో ఆరు గ్రాముల వెండి విరాళం

**దశ యాదగిరిగుట్ట :**యాదాద్రి పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శ్రీమాన్ బూస్ కృష్ణ రెండు లక్షల యాభై వేల రూపాయల విలువ కలిగిన ఒక కిలో ఆరు గ్రాముల వెండి ఆరాధనా పాత్రలను సమర్పించారు. ఈ భక్తిపూర్వక దానం ఆలయ ప్రసాదానికి మరింత పవిత్రత్వం చేకూర్చింది.
**సికింద్రాబాద్ వారాసిగుడ స్థిరవాసులు.**
శ్రీమాన్ బూస్ కృష్ణ యాదాద్రి పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి మొత్తం 1 కిలో 106 గ్రాముల వెండి పాత్రలు అర్పించారు. ఇది ఆయన భక్తి, దాతృత్వానికి నిదర్శనం. ఆలయ నేపథ్యం పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం భక్తులకు ప్రసిద్ధి చెందిన క్షేత్రం. ఇక్కడి ఆరాధనా కార్యక్రమాల్లో వెండి పాత్రలు ముఖ్య పాత్ర పోషిస్తాయనీ అర్చకులు తెలిపారు. ఇటీవలి దానాల్లో ఇది ప్రత్యేకమైనదనీ... ఇలాంటి దానాల ప్రాముఖ్యత తెలుగు రాష్ట్రాల్లో ఆలయాలకు వెండి, బంగారు దానాలు సాధారణం. ఇవి పూజా వస్తువులుగా ఉపయోగపడతాయని, భక్తుల భావాలను ప్రతిబింబిస్తాయని పలువురు పేర్కొన్నారు.

## పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు: డీజీపీ శివధర్ రెడ్డి


**దశ, హైద్రాబాద్**
తెలంగాణ రాష్ట్ర పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని అంతర్గత లేఖ ద్వారా హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో (కుటుంబ సంబంధాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు మొదలైనవి) పోలీసులు తలదూర్చకూడదని, అటువంటి విషయాల్లో జోక్యం చేసుకుంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "గీత దాటితే వేటు తప్పదు" అనే సూక్తి గుర్తుచేస్తూ, పోలీసు స్టేషన్లను పంచాయితీ అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలు సెటిల్ చేస్తే ఎవరైనా (హోం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ) బాధ్యుడవుతారని హెచ్చరించారు. "సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. ప్రతి పోలీసుకూ ఇది తెలుసు. అయినా వాటిపై దృష్టిసారించి, పోలీసు స్టేషన్‌లను సెటిల్మెంట్ సెంటర్లుగా మార్చడం తప్పు. ఇలాంటి ఫిర్యాదులు వస్తే, పార్టీలు/పంచాయితీలకు



మళ్లించాలి" అని పేర్కొన్నారు. ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్లు, అధికారులపై తక్షణమే వేటు (కఠిన చర్యలు) పడుతుంది. ఎస్పీలు, సీపీలు, హోం గార్డులు - ఎవరూ మినహాయింపు లేదు." అని తెలిపారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదు. అక్రమాలు, నీతి లోపాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుంది. మన ప్రవర్తన యూనిఫామ్‌కు గౌరవాన్ని, ప్రభుత్వానికి ప్రతిష్టను, సమాజంలో శాంతిని కల్పించాలి" అని కోరారు.

## ఏడాదిలో కండోమ్స్ కోసం లక్ష రూపాయిలు..

**మొదటి పేజీ తరువాయి**
అత్యంత కనిష్టంగా ఖర్చు పెట్టాడు. అతడు కేవలం పది రూపాయల ఆర్డర్ మాత్రమే ఇచ్చాడు. పది రూపాయల విలువైన ప్రింట్ అవుట్ కావాలని అతడు ఆర్డర్ పెట్టాడు. వాటిని మాత్రమే అతడు తెప్పించుకున్నాడు. ఈ ఏడాది ఇన్స్టా మార్ట్ లో అత్యంత కనిష్టమైన లావా దేవి ఇదేనని ఆ సంస్థ పేర్కొంది.. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ వ్యక్తి లేటెస్ట్ ఐఫోన్ కోసం ఏకంగా 4.3 లక్షలు ఖర్చు పెట్టాడు.. ఇది అత్యంత ఖరీదైన లావాదేవీ అని ఇన్స్టా మార్ట్ ప్రకటించింది. కేవలం అతడు ఫోన్ల కోసమే భారీగా ఖర్చు పెట్టాడని ఇన్స్టా వెల్లడించింది. మరోవైపు ఓ వ్యక్తి ఏడాదిలో 22 లక్షల ను వివిధ ఉత్పత్తుల కొనుగోలుకు ఖర్చు పెట్టాడు. ముంబై నగరానికి చెందిన ఓ వ్యక్తి దాదాపు 15.16 లక్షల విలువైన బంగారాన్ని కొనుగోలు చేశాడు. చెన్నై నగరానికి చెందిన ఓ వ్యక్తి క*డో*మ్ ల కోసం ఏకంగా లక్ష రూపాయలు ఖర్చు పెట్టాడు. ఇన్ స్టా మార్ట్ నివేదిక ప్రకారం మనదేశంలో టైర్ 2 నగరాలలో రాజ్ కోట్ వేగవంతమైన అభివృద్ధిని నమోదు చేస్తోంది. ఇప్పటికే ఈ నగరం 10రెట్ల వృద్ధిని నమోదు చేసింది. లుధియానా ఏడు, భువనేశ్వర్ నాలుగు రెట్ల




వృద్ధిని శ్రద్ధ చేసుకుంది.. ప్రజలు ఎక్కువగా ఆర్డర్ చేసిన వాటిల్లో కరివేపాకు మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత పెరుగు, గుడ్లు, పాలు, పండ్ల వంటివి ఉన్నాయి.. కేరళ రాష్ట్రంలోని కొచ్చి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 368 సార్లు కరివేపాకు కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ప్రకారం చూసుకుంటే రోజుకు సగటున ఒకసారి అతడు ఆర్డర్ పెట్టినట్టు అర్థమవుతుంది. బెంగళూరు నగరానికి చెందిన ఓ వ్యక్తి తరచూ ఇన్ స్టా మార్ట్ లో కొనుగోలు జరిపాడు. అదే కాదు తనకు వస్తువులను డెలివరీ చేయడానికి వచ్చిన వ్యక్తికి ఏకంగా 68,600 టిప్ గా చెల్లించాడు. ఇక మిగతా తినుబండారాలు కూడా భారీగానే విక్రయమయ్యాయని ఇన్ స్టా మార్ట్ వెల్లడించింది. ఉదయం 7:00 నుంచి 11 గంటల వరకు.. సాయంత్రం 4గంటల నుంచి ఏడు గంటల వరకు తమకు ఆర్డర్లు ఎక్కువగా వచ్చినట్టు ప్రకటించింది.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.